కౌకుంట్లలో శివుడికి ప్రత్యేక పూజలు

చేవెళ్ల రూరల్, మార్చి 18 : మండల పరిధి కౌకుంట్ల గ్రామంలోని ఈశ్వరుని బాయి దగ్గర ఉన్న సహజ బ్రహ్మ సూత్ర శివాలయ నూతన ఆలయ నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పట్లోళ్ల లక్ష్మారెడ్డి, నాయకులు అనంతరెడ్డి, వైభవ్ రెడ్డి, శివకుమార్, నాందేవ్, మాధవ్ గౌడ్, యాదగిరి, బొజ్జ సత్యనారాయణ, పాల్గొన్నారు.

పెన్నులు అందజేత

కడ్తాల్, మార్చి 18 : పరీక్షా కేంద్రానికి వెళ్తున్న కడ్తాల్ కేజీబీవీకి చెందిన పదో తరగతి విద్యార్థులకు జడ్పీటీసీ దశరథ్‌నాయక్ సోమవారం పెన్నులను అందజేశారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాండు, జంగయ్య, భీక్యానాయక్ పాల్గొన్నారు.

నేడు సహకార సంఘం మహాజనసభ

తుర్కయాంజాల్, మార్చి 18 : తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం 50వ మహాజన సభను మంగళవారం మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహిచనున్నట్లు సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య సోమవారం తెలిపారు. సమమాశానికి సంఘం సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

నందిగామ, మార్చి 18 : నాయీ బ్రాహ్మణ సంఘం స్టేట్ కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ ఎలక్షన్ అధికారి సాంసాన్ ఆధ్వర్యంలో సోమవారం నందిగామ మండలం నాయీ బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా నందిగామ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రామచంద్రయ్య, కార్యదర్శిగా రాజ్‌కుమార్, కమిటీ సభ్యులుగా రాములు, రమేశ్, మిట్టు, మల్లేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతి వార్డూ పరిశుభ్రంగా ఉండాలి

ఆదిబట్ల, మార్చి 18 : మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డూ పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. సోమవారం మున్సిపల్‌లో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

షాబాద్: బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా రాసేందుకు వెళ్తున్న విద్యార్థులను చెక్ చేస్తున్న ఉపాధ్యాయురాలు

షాద్‌నగర్‌టౌన్ : జిల్లా పరిషత్ కుంట ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ

పది పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

ఇబ్రహీంపట్నం : హాల్‌టికెట్‌లు పరీక్షించి పరీక్షా కేంద్రంలోకి పంపుతున్న సిబ్బంది

షాబాద్, మార్చి 18: చేవెళ్ల నియోజకవర్గంలో పదో తరగతి పరీక్ష మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లో మొత్తం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 3,855 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 3,843 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 12 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు గైర్హాజరయ్యారు. షాబాద్ మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో 723 మంది విద్యార్థులకు 722 మంది, చేవెళ్ల మండలంలో ఐదు కేంద్రాల్లో 710 మంది విద్యార్థులకు 707 మంది, మొయినాబాద్ మండలంలో 6 కేంద్రాల్లో 1279 మందికి 1274 మంది, శంకర్‌పల్లి మండలంలో 6 కేంద్రాల్లో 1143 మందికి 1140 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆయా కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కడ్తాల్ : పరీక్షా కేంద్రం ఆవరణలో హాల్ టిక్కెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ఒకరు మినహా అందరూ హాజరు

ఇబ్రహీంపట్నం, మార్చి 18 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సోమవారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలోని 28 సెంటర్లల్లో 5790మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా...ఒకరు మినహా మిగతావారంతా పరీక్షలకు హాజరయ్యారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు ఉపాధ్యాయులు తరలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ కూడా ఏర్పాటుచేసి పరీక్షలు సజావుగా జరుగటానికి పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

కడ్తాల్ : మండలంలో మొత్తం 509 మంది విద్యార్థులకు 508 మంది విద్యార్థులు తొలిరోజు పరీక్షకు హాజరయ్యారని ఎంఈవో సర్దార్‌నాయక్, నోడల్ అధికారి జంగయ్య, చీఫ్ సూపరింటెండెంట్‌లు చందులాల్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, డిపార్ట్‌మెంట్ అధికారులు శ్రీధర్, చల్మారెడ్డి, కృష్ణయ్య తెలిపారు. తలకొండపల్లి మండలంలో 356 మంది విద్యార్థులకు 353 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలో 10, ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద, కొత్తూరు మండలంలో మూడు, నందిగామ మండలంలో ఒకటి, కేశంపేట మండలంలో మూడు, కొందుర్గు మండలంలో రెండు, చౌదరిగూడ మండలంలోని పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4228 మంది విద్యార్థులకు 4203 మంది పరీక్షకు హాజరరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ శంకర్‌రాథోడ్ తనిఖీ చేశారు.

కొత్తూరు : కొత్తూరు జడ్పీహెచ్ఎస్ ఏ సెంటర్‌లో 200 మంది విద్యార్థులకు 198 మంది, బీ సెంటర్‌లో 194 మందికి 193 మంది పరీక్ష రాశారు. మాంటిస్సోరీ హైస్కూల్‌లో 160 మంది విద్యార్థులకు గాను మొత్తం విద్యార్థులు పరీక్ష రాశారు. మొత్తం 551 మంది విద్యార్థులు పరీక్ష రాశారని ఆయన తెలిపారు.

ఆమనగల్లు : రెండు సెంటర్లలో 560 మంది విద్యార్థులకు 559 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ పాండు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐ బాల్‌రామ్‌నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

తాగు నీటి ఎద్దడిని నివారించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, మార్చి 18 : వేసవిలో ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడకుండా అధికారులు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శితో పాటు ఇతర అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడకుండా అవసరమైన మేరకు తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

అందుబాటులో ఉంటా...అభివృద్ధి చేస్తా

- రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

రాంరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం, మార్చి 18 : ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

మంచాల : మాజీ ఎంపీపీ గుండమోని జయమ్మ, మాజీ సర్పంచ్‌లు మల్లేశ్, శ్రీధర్ నాయక్‌లు మల్‌రెడ్డి రాంరెడ్డిని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : మల్‌రెడ్డి రంగారెడ్డిని గండిచెరువు గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జక్క సంజీవరెడ్డి, సీహెచ్ భాస్కరాచారి, వంగేటి గోపాల్‌రెడ్డి, పూజారి కొండల్‌గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ రాజ్ ఉద్యోగులు

కొత్తూరు, మార్చి 18: వర్క్ ఆర్డర్ విషయంలో తలెత్తిన వివాదంలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపీవోపై దాడి చేసిన ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

ఆదిబట్ల, మార్చి 18 : మున్సిపల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించి పది నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్ అన్నారు. సీఐటీయూ ఆదిబట్ల మున్సిపల్ కన్వీనర్ టి నర్సింహ్మ ఆధ్వర్యంలో సోమవారం ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బుగ్గరాములు, సత్యనారాయణ, బాబు, అనిల్, ఉపేందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన కొత్తూరు రెవెన్యూ అధికారులు

కొత్తూరు, మార్చి 18: ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే.. కొత్తూరు మున్సిపాలిటీలోని సర్వే నంబర్ 167 ప్రభుత్వ స్థలంలో ఎలక్ట్రికల్ ఏఈగా పనిచేస్తున్న విమల్‌బాబు అక్రమంగా భవనాన్ని నిర్మించారు. దీంతో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఆ భవనాన్ని జేసీబీల సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు ఉన్నా కూల్చివేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సహదేవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఆలూర్ గ్రామంలో జొన్న పంట పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారిణి తులసి

చేవెళ్ల రూరల్, మార్చి 18 : యాసంగిలో పంటలు పండించే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారిణి తులసి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో సోమవారం జొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాసంగి సీజన్ జొన్న పంట డిసెంబర్ మాసంలో విత్తనాలు చల్లడంతో ఏప్రిల్ నెల చివరి వరకు ధాన్యం రైతులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏవో వెంట రైతులు చేరాల రాంచంద్రయ్య ఉన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న విఘ్నేశ్ గౌడ్

చేవెళ్ల రూరల్, మార్చి 18 : మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి అనుబంధ గ్రామం జాజిగుట్టలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి దాతలు చేయూతనిస్తున్నారు. సోమవారం గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య గౌడ్ తనయుడు విఘ్నేశ్ గౌడ్ ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

సకాలంలో సబ్సిడీలు అందించాలి

- డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, మార్చి 18 : అన్నదాతల రుణాలకు సంబంధించిన సబ్సిడీలను నాబార్డ్ అధికారులు బ్యాంకర్లకు సకాలంలో అందించాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా అధికారులను కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని నాబార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రైతులకు రుణ పరిమితి పెంపు, సహకార బ్యాంకుల బలోపేతం తదితర విషయాలపై చర్చించినట్లు తెలిపారు. సహకార బ్యాంకుల ద్వారా నాబార్డ్ అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని రూ.1.50 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని తెలిపారు. సహకార సంఘాలు ద్వారా అందించే రుణాలపై పరిమితి విధించడంతో, రైతులు ప్రైవేట్ బ్యాంక్‌లను ఆశ్రయించి నష్టపోతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

శంకర్‌పల్లి సీఐ హబీబుల్లా ఖాన్

చేవెళ్ల రూరల్, మార్చి 18 : ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చేవారు, తీసుకునే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి సీఐ హబీబుల్లా ఖాన్ అన్నారు. మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో సోమవారం ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో కొందరు వ్యక్తులు అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అప్పు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, డబ్బులు సమయానికి కట్టని సమయంలో వారి వద్ద నుంచి వాహనాలు, ఇతర వస్తువులను తీసుకెళ్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారు ఇవ్వని స్థితిలో డబ్బులు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తే అది చట్టం దృష్టిలో నేరమని వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

- యాగశాలలో పూజలు చేసిన వేద పండితులు
- దేవతామూర్తులను దర్శించుకున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ప్రతిష్ఠించనున్న దేవతామూర్తుల విగ్రహాలను చూస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మార్చి 18 : మండలంలోని అన్మాస్‌పల్లి గ్రామంలోని రామేశ్వరావీ రాంజనేయ క్షేత్రంలో విగ్రహాల ప్రతిష్ఠానోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలోని కొండపై ..గ్రామానికి చెందిన కోర్పోలు లీలమ్మ, లక్ష్మారెడ్డి దంపతులు సొంత నిధులతో శివాలయం, రామాలయం, సరస్వతీ దేవి ఆలయాలను నిర్మించారు. సోమవా రం వేదపండితుడు, ఋత్విక్ మెళ్లూరి వెంకటేశ్వ రశర్మ ఆధ్వర్యంలో యాగశాల ను ప్రారంభించి గణపతిపూజ, పుణ్యాహవాచనం, వాస్తుపూజ, వాస్తు హోమం, పంచగవ్య ప్రాసన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులతో కలిసి వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ఆలయాల్లో ప్రతిష్ఠి ంచనున్న దేవతామూర్తుల విగ్రహాలను సందర్శించారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, నిర్వాహకులు విజయభాస్కర్‌రెడ్డి, కృ ష్ణారెడ్డి, సుధీర్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, హన్మానాయక్, వేణుగోపాల్, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, సేవ్యానాయక్, వెంకటయ్యగౌడ్, అనిల్ యాదవ్, రాజాగౌడ్, నర్సింహ, పాండూనాయక్, శ్రీను, జగన్, కుమార్, పర్వతాలు, కేశవులు, రామకృష్ణ, మహేశ్, భరత్ పాల్గొన్నారు.

వైభవంగా అలివేలుమంగ సమేత శ్రీవారి కల్యాణం

కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

ఆమనగల్లు, మార్చి 18 : పట్టణంలోని అలివేలుమంగ సమేత వెంకటగిరి వేంకటేశ్వర స్వామి కల్యాణం సోమవారం ఉదయం వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలు సమర్పించి ఆలయ ప్ర ధాన అర్చకుడు కృష్ణామాచార్యుల ఆధ్వర్యంలో కట్ట దేవేందర్ శాంతమ్మ, నర్సింహ–సుజాత, సోమశంకర్–సుజాత, రాజగోపాల్–రాజేశ్వరి, సత్యం తనుశ్రీ, కొండల్– జ్యోతి దంపతులు కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు కండె భాస్కర్, కండె లింగయ్య– సీతమ్మ అన్నదానం చేశారు. ఈ వేడుకకు పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు

వాటర్ ట్యాంకు బహూకరణ

కొత్తూరు, మార్చి 18: కొత్తూరు హరిజనవాడలోని అంగన్‌వాడీ సెంటర్‌కు కౌన్సిలర్ మాదారం నరసింహాగౌడ్ సోమవారం సింటెక్స్ వాటర్ ట్యాంకును బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు నీటి కోసం ఇబ్బందులు పడొద్దనే వాటర్ ట్యాంకు ఇప్పించామని తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌గౌడ్, ముర్ర జనార్దన్‌రెడ్డి, ఎరుకల విష్ణుమూర్తి, అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఐలయ్య

మంచాల, మార్చి 18 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన గజ్జి ఐలయ్య యాదవ్‌ను నియమించారు. ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొత్త యాదగిరిరెడ్డి నియామక పత్రాన్ని సోమవారం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ బలవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

గోడలపై ఉన్న వాల్ రైటింగ్‌ను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

మంచాల, మార్చి 18: అధికారులకు ప్రజలు సహకరించాలని మంచాల ఎంపీవో తేజ్‌సింగ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పంచాయతీ సిబ్బందితో పార్టీ జెండాలతోపాటు గోడలపై ఉన్న కరపత్రాలు, వాల్ రైటింగ్‌లను తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక

నందిగామ, మార్చి 18 : మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తుప్పుడు శ్రీకాంత్, ఉపాధ్యాక్షుడిగా పూర్ణం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా చెన్నగళ్ల సందీప్, కోశాధికారులుగా మధు, కిరణ్, రాజు, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణ, రమేశ్, ఆనంద్, గణేశ్, కరుణాకర్, సంపత్, బాబులను ఎన్నుకున్నారు.